విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమ గోదావరి

వివాదాలకు, అల్లర్లకు పాల్పడితే జైలుకే: ఎస్పీ

విశాలాంధ్ర-ఏలూరు క్రైమ్: ఎగ్జిట్ పోల్స్ పేరుతో ప్రజలు వివాదా లకు, అల్లర్లకు పాల్పడితే జైలుకే అని జిల్లా ఎస్.పి. డి.మేరీ ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికలు ఎగ్జిట్ పోల్స్, కౌంటింగ్ దృష్ట్యా గ్రామాల్లో వివాదాలు అల్లర్లకు లేకుండా శాంతియుతంగా ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రతి రోజు గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తూ అవగాహన సభలను చేపడుతున్నామని తెలిపారు. కౌంటింగ్ జూన్ 4వ తేదీన నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్, 144 సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి నడుచుకోవాలన్నారు. ఇతరులను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, అనవసరపు గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యం అని సీపీఐ ఏలూరు జిల్లా కౌన్సిల్ సభ్యుడు టీవీఎస్ రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని హామీలు అమలు చేయడంలో మోదీ విఫలం అయ్యారని ఆయన తెలిపారు. విదేశీ బ్యాంకులో దాచుకున్న నల్లధనాన్ని ప్రతి పేద కుటుంబానికి 15 లక్షలు అకౌంట్ జమ చేస్తానని మోసం చేసాడని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలను అమలు చేసి ప్రభుత్వ రంగ పరిశ్రమలను నెలకొల్పుతోందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజల విశ్వసించడనలేదని ఆయన తెలిపారు. పలు ఆర్థిక నేరాల్లో ముద్దాయిగా ఉన్న జగన్మోహనరెడ్డి న్యాయస్థానాలను సైతం గౌరవించకుండా నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-భీమవరం టౌన్ : పెదగరువు గ్రామంలో శ్రీకోదండ రామాలయం ప్రక్కన భక్తుల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని హనుమాన్ జయంతి రోజైన శనివారం ఏర్పాటు చేశారు. ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, ఎంపీటీసీలు కేతా నాగమణి, తిరుమాని తులసిరావు, బొమ్మిడి కొండరాజులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భక్తుల సహకారంతో పది అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరిచర్ల సత్యనారాయణమ్మ, శివరామరాజు,సాయిరాజు, భరత్, కలిదిండి వాసు, దాట్ల శ్రీనివాసరాజు, అల్లూరి సూరపరాజు, కూనపు రాజు అప్పలరాజు, కలిదిండి రంగరాజు, కూనపు రాజు బలరామరాజు, పెనుమత్స వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా సంస్థలో ఉద్యోగుల పాత్ర కీలకం

విశాలాంధ్ర - తాడేపల్లి గూడెం: బీమా సంస్థ గణనీయమైన వృద్ధిలో ఉద్యోగులు, మార్కెటింగ్ సిబ్బంది నిర్వహించే పాత్ర కీలకమని తాడేపల్లిగూడెం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ వై. శ్రీధర్ అన్నారు. స్థానిక ఎల్.ఐ.సి. కార్యాలయంలో సిబ్బంది ఎస్. ఉమామహేశ్వర రావు, (హెచ్. జి. ఏ.)డి. వి.పి. విశ్వేశ్వరరావు (డెవలప్మెంట్ ఆఫీసర్) పదవీ విరమణ సమావేశం జరిగింది. అఖిల భారత బీమా పెన్షనర్ల సంఘ నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ, ఎల్ ఐ సి ఉద్యోగుల సంఘ నాయకులు సుధాకర్, ఎస్.సత్యనారాయణ, ఎన్.శ్రీనివాసరావు, రాజమండ్రి డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, నున్న శ్రీరామ్, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ సీఎస్ఎన్‌లో అచీవర్స్ డే

విశాలాంధ్ర-భీమవరం: విద్యార్థి చదువుకుని మంచి ఉద్యోగాన్ని సాధించినప్పుడే తల్లిదండ్రులు సంతోషపడ్తారని ఆ దిశగా విద్యార్థులు కలలను సాకారం చేసుకోవాలని జగదీశ్ మెరైన్స్ ఎక్స్‌పోర్ట్స్ అధినేత తోట జగదీష్ అన్నారు. డాక్టర్ చీడే సత్యనారాయణ కళాశాలలో శనివారం అచీవర్స్ డే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల నుంచి వంద మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనందుకు అచీవర్స్ డే నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చీడే సత్యన్నారాయణ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో మంచి కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సకుమళ్ళ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ వడుపు గోపీ, స్టార్టప్ కంపెనీ సి.ఈ. ఓ వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సలీం ఖాన్, స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, అధ్యాపకులు బొమ్మదేవర ప్రభాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చికెన్ వేస్ట్ వాహనం సీజ్



విశాలాంధ్ర - నిడమర్రు: తోకలపల్లి గ్రామం శివారున శుక్రవారం రాత్రి చికెన్ వేస్ట్‌ను అక్రమంగా తరలిస్తున్న గంటసాల రవితేజను అరెస్టు చేసి వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేశామని నిడమర్రు ఎస్సై ఆర్ శ్రీనివాస్ తెలిపారు. ఆయనకు వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో రవితేజను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

ఘనంగా హనుమాన్ జన్మోత్సవం

విశాలాంధ్ర - వేలేరుపాడు : హనుమంతుని జన్మోత్సవం సందర్భంగా మండలంలో వేడుకలను పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ఎర్రబోరు, శివకాశీపురం, రుద్రమకోట తదితర గ్రామాలలో హనుమంతునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దాతల సహకారంతో ఎర్రబోరు గ్రామంలో అన్న సమారాధన ఏర్పాటుచేశారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు, చిన్నపిల్లలు ఎంతో ఉత్సాహంగా హనుమంతుని జన్మోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.

పులపర్తికి కనుమూరి శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం: అసెంబ్లీ జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులును నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులపర్తి దంపతులకు కనుమూరి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులిద్దరు వర్తమాన రాజకీయాలపై చర్చించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఉండి జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేట్ లైసెన్స్ పదిలమేనా..?

లైసెన్సుల వ్యయం మరింత భారం
ప్రభుత్వ విధానంలోనే ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు : కేంద్ర ప్రభుత్వ నిర్ణ యం మేరకు రాష్ట్రంలో ఈనెల 1వ తేదీ నుంచి డ్రైవిం గ్ లైసెన్స్ పంపిణీ బాధ్యతలు రాష్ట్రంలోని ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రాల యాజమాన్యాలకు కేటాయి స్తున్నారు. డ్రైవింగ్ శిక్షణతో పాటు లైసెన్స్ జారీ సిఫారసు కూడా ప్రైవేటు డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలే జారీ చేయాల్సి ఉంటుంది. దీన్ని గుర్తింపు పొందిన రవాణా యూనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అవేమీ పట్టించుకో కుండా లైసెన్స్ పంపిణీ విధానం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పెట్టేసారు. ఇప్పటికే రవాణా రంగంలో సరైన శిక్షణ లేని కారణంగా కనీస రోడ్డు నియమాలు తెలియక, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి కారణా లతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి వేలమంది మధ్యంతరంగా మృతి చెందడం జరుగుతుంది.

వ్యతిరేకిస్తున్న రవాణా శాఖ యూనియన్లు...

డ్రైవింగ్ లైసెన్స్ విధానం ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళితే ఇష్టారాజ్యంగా లైసెన్సులు జారీ జరిగి మరిన్ని రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయి వేలల్లో ఉన్న మృతుల సంఖ్య లక్షల్లోకి చేరుకునే ప్రమాదం ఉందని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ గుర్తింపు రవాణా శాఖ యూనియన్లు దీని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తక్షణం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మార్చుకొని, ప్రైవేట్ శిక్షణా కేంద్రాలకు కాకుండా ప్రభుత్వ పరిధిలోని రవాణా శాఖ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ జారీ కార్యక్రమాన్ని కొనసాగించే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం సులభంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకునేలా కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలు తీసుకొచ్చిన విషయం గురించి వివరిస్తూ నేటి నుంచి డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీవో కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, డ్రైవింగ్ స్కూల్‌కి వెళ్లి లైసెన్స్‌కు అర్హత పొందవచ్చు అని చెబుతుంది. డ్రైవింగ్ టెస్ట్ కోసం ఆర్టీవో కేంద్రాలకు వెళ్లకుండా ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలలో ధ్రువపత్రం తీసుకొని, ఆర్టీవోల ద్వారా లైసెన్స్ పొందేలా కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది.

ట్రాఫిక్ నిబంధనలు..

మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే రూ. 25 వేల వరకు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆ వెహికల్ రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారు. ఆ మైనర్‌కు పాతికేళ్ళు వచ్చేవరకు డ్రైవింగ్ చేయకుండా ఆంక్షలు విధిస్తారు. ఇంకా అతివేగానికి రూ.1000 నుండి 2 వేల వరకు జరిమానా విధించనున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ. 500 జరిమానా విధి స్తారు. ఇలా అనేక కొత్త నిబంధనలు రవాణా రంగం లో ఈ నెల ఒకటి నుండి అమలు చేయనున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని వాహనదారులు తమ వాహనాలను నడపవలసి ఉంటుంది.

నూతన విధానం నష్టదాయకం...

రవాణా రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న మార్పుల వలన వాహనదారులకు పలు సమస్యలు ఉత్పన్నం కావడంతో పాటు అదనపు వ్యయం కూడా భరించాల్సి ఉంటుంది. ముఖ్యంగా లైసెన్స్ పొందే వారికి శిక్షణతో పాటు, లైసెన్సు కోసం ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేసే అవకాశం ఉంది. ఒకపక్క వాహనదారులు అదనపు వ్యయాన్ని భరించాల్సి వస్తుంటే,

మరో పక్క ప్రైవేటు వ్యక్తుల సిఫారసు మేరకు లైసెన్స్ పొందిన డ్రైవర్ల వలన ప్రయాణికుల ప్రాణాలు గాలిలో ఉంటూ ఎప్పుడు పోతాయో అని ఆందోళనలో ప్రయాణించాల్సి ఉంటుంది. ఇలా నూతన లైసెన్స్ విధానం వలన అటు వాహన చోదకులకు.. ఇటు ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉంటుందనేది వాస్తవం.

రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి: చింతమనేని

విశాలాంధ్ర-పెదవేగి: ప్రభుత్వం, విద్యుత్, పోలీస్ శాఖ అధికారుల ఉదాసీనత వల్ల రైతులు ఎన్నో అవస్థల పాలవుతున్నారని, తక్షణమే తగు చర్యలు చేపట్టాలని దెందులూరు మాజీ ఎమ్మెల్యే, కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. రైతులు తమ సమస్యలు విన్నవించారు. ఇటీవల తమ పొలాల్లోని ట్రాన్స్ఫార్మర్లను దొంగలు ఎత్తు కెళ్ళారని, వాటిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఎఫ్.ఐ.అర్ కాపీలను విద్యుత్ శాఖ అధికారులకు అందించి రోజులు గడుస్తున్నా, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయకుండా ఫైల్ అక్కడుంది, ఇక్కడుంది అంటూ తాత్సారం చేస్తున్నారని తెలిపారు. తన పొలంలో 25హెచ్ .పి.ట్రాన్స్ఫార్మర్ పోయిందని ఫిర్యాదు చేసి నెల గడుస్తున్నా కనీసం విద్యుత్ అధికారుల్లో స్పందన లేదని కొమ్మా చింతయ్య అనే రైతు తెలిపారు. దీంతో రైతుల సమస్యలపై తక్షణమే స్పందించిన చింతమనేని ప్రభాకర్ జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. రైతుల పొలాల్లో దొంగలు పడి యధేచ్ఛగా ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం చేస్తుంటే పోలీస్ శాఖ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. పోలీస్ శాఖ నిర్లక్ష్యం వల్ల ట్రాన్స్ఫార్మర్ల కొరత ఏర్పడి రైతులు ఇంతగా ఇబ్బందులు పడుతుంటే, ఆ ఘటనలపై పోలీస్ శాఖ వైఫల్యాలను ప్రస్తావిస్తూ విద్యుత్ శాఖ సి. ఎం.డి. రాష్ట్ర డిజిపికి లేఖ రాయాలని చింతమనేని సూచించారు. విద్యుత్ శాఖా మంత్రి ఎలాగో నిద్ర పోతున్నారు, ఇటు అధికారులు కూడా ఉదాసీనత వ్యవహరిస్తే రైతుల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. సత్వరమే రైతులకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని చింతమనేని కోరారు. తమ సమస్యలపై సత్వరమే స్పందించిన చింతమనేని ప్రభాకర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీలో ఆన్లైన్ యాప్ రద్దు చేయాలి: రామకృష్ణ

విశాలాంధ్ర - నిడమర్రు: ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంట్, మంచినీరు, మజ్జిగ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం నిడమర్రు అడవి కొలను పెద నింద్రకొలను తదితర గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ సుమారు 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్నారని అన్నారు. ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న ఉపాధి కూలీలకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలని ఉన్న అధికారులు ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు. ఆన్లైన్ యాప్ తీసుకు రావడం వలన కూలీలకు పని ఒకచోట ఫొటోస్ తీయడం మరోచోట జరగటంతో పని ఆలస్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్షరాస్యులైన ఉపాధి కూలీలకు ఫొటో ఆన్లైన్ సిస్టం తీసుకురావడం సిగ్గుచేటు అన్నారు. పని ప్రదేశాలలో కూలీలకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విమర్శించారు. కూలీలకు ఇవ్వాల్సిన పే స్లిప్లు ఇవ్వకపోవడంతో రోజువారి వేతనం ఎంత పడుతుందో తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చంద్రావు నారపల్లి రమణారావు, కోన శ్రీనివాస రావు, గవర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-భీమవరం: ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను, మీడియా సెంటర్లను జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. తొలుత విష్ణు ఇంజనీరింగ్ కళాశాలలో నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని, మీడియా సెంటర్ ను పరిశీలించారు. మీడియా సెంటర్ లో హై స్పీడ్ ఇంటర్నెట్, వైఫై కనెక్టివిటీ, టెలివిజన్లు ఏర్పాటు తదితర అంశాలపై తగు సూచనలను సంబంధిత అధికారులకు జారీచేసారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ టేబుల్స్, సిట్టింగ్ ఏర్పాట్లును పరిశీలించి ఇబ్బంది లేని విధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉండి నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్యతో కలిసి పరిశీలించారు. టేబుల్స్ అమరిక, రౌండ్ ల వారి వివరాల ప్రొఫార్మాలు, ఎన్ కోర్ లో డేటా నమోదు, అభ్యర్థులు, ఏజెంట్లు, తదితర విషయాలపై ఉండి రిటర్నింగ్ అధికారితో చర్చించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు లోపలికి వెళ్లే మార్గాలకు సూచిక బోర్డులు స్పష్టంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైసులు లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు చందన దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మద్రాపు సన్యాసిరావు, తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలో పంచముఖ హనుమాన్ దేవాలయం నందు బంజారా బజరంగీ భేరి కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు,మంగపతి యాదవ్, భూక్యా వేణు గోపాల్, జరభల చందా నాయక్, ఆచంట సీతా రామయ్య, దేవరపల్లి సీతా రామ ప్రసాద్, చాత్రాతి యుగంధర్,కన్నం సర్వేశ్వరావు, భూక్యా సురేష్, ధరావత్ బంగారయ్య, జరభల పూర్ణయ్య, భూక్యా వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - కలిదిండి: హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం మండలంలోని కోరుకొల్లు, సాన రుద్రవరం, కలిదిండి, గురవాయపాలెం, మూలలంక, పెద్దలంక, తాడినాడ, కొండూరు, వెంకటాపురం, కాళ్ల పాలెం, ఆరుతెగలపాడు, కొండంగి తదితర గ్రామాలలో ఆంజనేయ స్వామి ఆలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయ స్వామి దర్శించుకున్నారు. దంపతులు పాల్గొని ఆంజనేయస్వామికి తమలపాకులతో పూజలు చేశారు. గ్రామాలలో అన్న సమారాధన నిర్వహించారు. కలిదిండిలో 4,000 మందికి అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. తాటినాడ, కాళ్ల పాలెం అభయాంజనేయ స్వామి ఆలయాలలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు. ఆంజనేయ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కలిదిండి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆంజనేయస్వామి దర్శించుకుని పూజలు చేశారు. ఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

భోజనం నాణ్యతగా ఉండాలి..

విశాలాంధ్ర-భీమడోలు: మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని మధ్యాహ్న భోజన పథకం జిల్లా కో ఆర్డినేటర్ గౌస్ మొహిద్దీన్ అన్నారు. శనివారం భీమడోలు హైస్కూల్ ఆవరణలో మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఈమేరకు ప్రతి ఏజన్సీ చర్యలు తీసుకోవాలని సూచించారు. భోజనం వండే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వంటల పోటీలు నిర్వహించారు. వండిన వంటలను రుచి చూసి అభినందించారు. కార్యక్రమంలో భాగంగా అగ్నిప్రమాదాలు పట్ల భీమడోలు ఫైర్ ఆఫీసర్ నాగరాజు అవగాహన కల్పించారు ఫైర్ డెమో నిర్వహించారు. జిల్లా మధ్యాహ్న భోజన పథకం వంట మాస్టర్ ట్రైనర్ జయమ్మ కార్యక్రమంలో పాల్గొని వివిధ ఆహార పదార్థాలన్ను వండ వలసిన మెలకువలను తెలియపరిచారు. కార్యక్రమంలో జిల్లా శానిటేషన్ కోఆర్డినేట ర్ కుమార్, మండల ఎంఈవోలు శ్రీనివాసరావు, భాస్కర్ కుమార్, ఇంచార్జ్ హెచ్ఎం అహ్మద్, మండల సిఆర్పిలు సత్య ప్రసాద్, రమణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్: కలెక్టర్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓట్ల లెక్కింపు కేంద్రాలు సిద్ధం చేశామన్నారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించే సర్. సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్‌లకు ఏవిధమైన మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామని అదే రీతిలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రాతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతవాతావరణంలో జరగడంతోపాటు ఓటర్ టర్నౌట్ కూడా పెరిగిందన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో 24/7 సిసి కెమేరా నిఘా ఉందన్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గా లకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ కలిసి ఓట్ల లెక్కింపుకు 28 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామ న్నారు. ప్రతి ఈవిఎంల ఓట్ల లెక్కింపు సుమారు 20 నిమిషాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నా మన్నారు. ఈ విధంగా 16 నుంచి 21 రౌండ్లలో ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఉండవచ్చ న్నారు. జిల్లాలో సుమారు 17,500 పోస్టల్ బ్యాలెట్లను 3 రౌండ్లలో పూర్తిచేసేందుకు 3 టేబుల్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు కోసం సుమారు వెయ్యి మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈవిఎంలలో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3 నుండి 4 గంటలలోపు పూర్తి కాగలదని అంచనా వేశామని అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ తుది ఫలితాలు సాయంత్రం 5 - 6 గంటల మధ్య పూర్తి కావచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 144 సెక్షన్ అమల్లో ఉందని కౌంటింగ్ కేంద్రం పరిధిలో నో ఫ్లై జోన్ గా నిషేధ ఆజ్ఞలు అమల్లో ఉన్నాయన్నారు. కౌంటింగ్ హాలులోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైజ్‌లు అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

నిధుల స్వాహాపై ఉన్నతాధికారులు సీరియస్

విశాలాంధ్ర-లింగపాలెం: మఠంగూడెంలో మహిళా సంఘాలకు చెందిన పొదుపు ఖాతాల నుంచి నిధులు స్వాహా చేసిన సంఘటన వెలుగులోకి రావడంతో జిల్లా అధికారులు సీరియస్ అయ్యారు. నిధులు స్వాహా సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మహిళా సంఘాలకు తెలియకుండా వారి ఖాతాలలో ఉన్న నిధులను బ్యాంకు నుంచి డ్రా చేయటంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. మహిళా సంఘాల వారంతా సీఏలపై నమ్మకంతో ఆర్థిక లావాదేవీలు జరుపుతుంటారు. ఈ నమ్మకాన్ని అడ్డుపెట్టుకొని మోసాలకు పాల్పడి నిధులు కాజేయటంపై సర్వత్రా విమర్శలు నెలకొన్నాయి. లింగపాలెం మండలానికి సంబంధించి మఠం గూడెంలో జరిగిన సంఘటనలు ఇంతకుముందు వెలుగులోకి రాలేదు. చిన్న చిన్న సంఘటనలు జరిగిన వాటిని సర్దుబాటు చేసుకోవడం జరిగింది. కానీ ఇప్పుడు జరిగిన సంఘటనవల్ల మహిళా సంఘాల నుంచి ఆందోళన వ్యక్తం అవుతుంది. పెద్ద మొత్తంలో మఠం గూడెం పంచాయతీలో సీఏ నిధులు స్వాహా చేసినట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. పొదుపు ఖాతాల్లో ఉన్న సొమ్మును ఎలా డ్రా చేయగలిగారనే ప్రశ్న తలెత్తుతుంది. వ్యక్తిగతంగా పెద్ద మొత్తంలో ఖాతాదారులు బ్యాంకులలో నిల్వ చేసుకున్న సొమ్మును తీసుకోవాలంటే అనేక నిబంధనలు పేరిట ఇబ్బందులు పెడుతుంటారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకునే బ్యాంకు సిబ్బంది లక్షల్లో నగదును మరొకరికి ఎలా ఇచ్చారని చర్చ జరుగుతుంది. నిధుల స్వాహాలో సీఏకి ఎవరైనా సహకరించారా?అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఏదేమైనప్పటికీ నిధులు స్వాహా సంఘటనపై ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మహిళా సంఘాల నాయకురాళ్లు కోరుతున్నారు. ఈ సంఘటన వెలుగులోకి రావడంతో జిల్లా ఉన్నతాధికారులు దర్యాప్తుకు ఆదేశాలు ఇచ్చారు. నిధుల అక్రమ స్వాహాపై ప్రమేయం ఉన్న వారందరిపై చర్యలు తీసుకుంటామని వీరు తెలిపారు. నిధుల స్వాహాపై దర్యాప్తు కొనసాగుతుంది.

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ ప్రణాళిక, విద్య, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, శాఖల అభివృద్ధి అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో తమతమ శాఖల ప్రగతి నివేదికలపై వివరణ, సమీక్ష జరిగింది.

సమావేశంలో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, వివిధ శాఖల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జైలును సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ స్పెషల్ సబ్ జైల్‌ను సందర్శించారు. ముద్దాయిలతో నేరుగా మాట్లాడి వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బెయిల్, ష్యూరిటీ వివరాలను సంబంధిత కోర్టు న్యాయమూర్తిని, ముద్దాయి తరపు న్యాయ వాదిని వాకబు చేసి కేసుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ముద్దాయిలకు మండల న్యాయ సేవా సంస్థ తరపున ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఆయన జైలు పరిసరాలను, ముద్దాయి బ్యారక్ లను, వంటశాలను, స్టోర్ రూమ్, ఆఫీస్ రూం లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్, భీమవరం సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు, 1వ అదనపు సివిల్ జడ్జి పి.మనీషా, 2వ అదనపు సివిల్ జడ్జి డి.ధనరాజు, జైలు సూపరింటెండెంట్ డి.వెంకటగిరి, ఉచిత న్యాయవాదులు అంబేద్కర్, బి.లోకేశ్వర రావు, బి.సురేష్ కుమార్, కె.జ్యోతి, పివిఎల్ మహాలక్ష్మి, కోర్టు సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - కలిదిండి: ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరుకొల్లు గ్రంథాలయం అధికారి ఆర్. రాఘవులు అన్నారు. శనివారం మండ లంలోని కోరుకొల్లు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. కలిదిండి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నీతి కథలను చదివించడం కార్యక్రమం నిర్వహించారు. కలిదిండి శాఖా గ్రంథాలయాంధికారి జె.రమేష్ బాబు మాట్లాడుతూ పిల్లలకు ఇష్టమైన కథలు వివరించి వాటిలో ఉన్న నీతిని వారికి తెలియజేసి కథలు చదవడంతో ఊహ శక్తి పెరుగుతుందన్నారు. స్ఫూర్తినిచ్చే కథలు దేశ నాయకులు, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి కథలు లైబ్రరీలో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాన్ని అందురూ ఉపయోగించుకోవాలని కోరారు.

స్వామివారికి అభిషేకాలు

విశాలాంధ్ర కామవరపు కోట: శ్రీహనుమాన్ జయంతి సందర్భంగా కామవరపుకోట చౌదన సెంటర్లో రావి చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి వారికి ఉదయం నుంచి అభిషేకాలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులందరికీ నిరాజన మంత్రపుష్పములు ఇచ్చి తీర్థప్రసాద వినియోగం చేశారు. అర్చకులు సుదర్శనం దుర్గబాబు, సుదర్శనం శ్రీనివాసచార్యులు భక్తులందరికీ నీరాజనా మంత్రపుష్పములు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

దుకాణంలోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అదుపుతప్పి క్వారీ లారీ టైర్ల దుకాణంలోకి దూసుకు వెళ్లిన సంఘటన మండలంలో బయ్యనగూడెం గ్రామ శివారు పెట్రోల్ బంకు వద్ద శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొయ్యలగూడెం నుండి జంగారెడ్డిగూడెం వైపుగా వెళుతున్న లారీ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చేసరికి ఒక్కసారిగా అదుపుతప్పి టైర్ల దుకాణం లోకి దూసుకుపోయిందని, బయ్యనగూడెం నుండి పెట్రోల్ బంక్ వైపు వస్తున్న ద్విచక్ర వాహన దారుడుకి, లారీ క్లీనర్‌కు కాళ్ళు విరిగిపోయాయని పేర్కొన్నారు. స్థానికుల సహాయ సహకారాలతో ప్రమాదానికి గురైన వారి ఇరువురిని ఆసుపత్రికి తరలించారు.

CHANGE OF NAME

I, BODDUPALLI VENKATA RAMESH, S/o B.Adam, Resident of D.No.3-80, Harijanapeta, Thokalapudi Village, Veeravasaram Mandal, West godavari District, A.P-534247. I have changed my name from **BODDIPALLI VENKATA RAMESH (Old name)** To **BODDUPALLI VENKATA RAMESH (New name)** for all practical purposes.

CHANGE OF NAME

I, BODDUPALLI VENKATA RAMESH, S/o B.Adam, Resident of D.No.3-80, Harijanapeta , Thokalapudi Village, Veeravasaram Mandal, West godavari District, A.P-534247. I have changed my son name from **BODDIPALLI JOY ADAMS (Old name)** To **BODDUPALLI JOY ADAMS (New name)** for all practical purposes.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తాళ్ళరేవు, యానాం : ఆంజనేయస్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా తాళ్లరేవు, యానాం పరిసర ప్రాంతాలలో వేంచేసి యున్న ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద ఉదయం నుండి ప్రత్యేక పూజలు ఆచరించి అనంతరం మహా అన్న సమారాధన కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. తాళ్లరేవు మండలం జార్జి పేట మరియు నీలపల్లి గ్రామాలలో హనుమత్ జన్మదిన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ప్రసాదం స్వీకరించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. అదేవిధంగా యానాం నియోజకవర్గంలో హనుమత్ జన్మదిన వేడుక సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యానాం శివాలయంలో వేంచేసియున్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ఆర్ఎస్ఎస్ మరియు భక్తజన సమూహంతో యానాం పురవీధులలో ఊరేగింపుగా బయలుదేరి గోపాల్ నగర్ హైవే రోడ్డు వద్ద వేంచేసియున్న హనుమంతుని భారీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమాల అనంతరం వేలాదిమందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదం స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తుపాకుల ప్రసాదరావు, మొలగజ్జల ఆనందరావు, ఎంపీ వి రామారావు, అరుణ్, రాజు, కోలా సుబ్రహ్మణ్యం, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్గంపేట : హనుమజ్జయంతిని పురస్కరించుకుని శనివారం ఆంజనేయ స్వామి ఆలయాల్లో తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో అధిక సంఖ్యలో భక్తులు దర్శిం చుకున్నారు. శ్రీ రావులమ్మతల్లి తోపుడు బండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న పంచముఖ ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకాలతో పాటు, వివిధ రకాల పండ్లతో అభిషేకం చేశారు. ఆయా ఆలయాలను అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలాగే మండలంలోని పలు ఆంజనేయస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలమూరు : వైశాఖ బహుళ దశమి సందర్భంగా శనివారం ఆలమూరు మండలంలోని హనుమాన్ ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వైశాఖ బహుళ దశమిని హనుమాన్ జన్మోత్సవంగా భక్తులు ఆచరిస్తారు. ఆలమూరు, పెదపల్ల, చింత లూరు, మోదుకూరు, జొన్నాడ తదితర గ్రామాల్లో ఆంజనేయస్వామికి తమలపాకు పూజలు, వడమాల ధారణ వంటి కార్యక్రమాలతో అభిషేకాలు, అర్చనలు కోలాహలంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కొత్తపేట : గ్రామ గ్రామాన హనుమద్ జయంతి ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలివెల గ్రామంలో విస్సకోట మారుతి బంగారం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వందమంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గన గంగాధర్ రావు, దేవదాయ శాఖ రిటైర్డ్ ఈవో కొండేపూడి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

- గండేపల్లి : హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల వద్ద జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గండేపల్లిలో మంచినీటి చెరువుగట్టుపై వేంచేసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద కమిటీ సభ్యులు సహకారంతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సింధూరంతో కుంకుమార్చన జరిపారు. అందులో భాగంగా మల్లేపల్లి గ్రామంలో జాతీయ రహదారి పక్కన వెలసిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ జన్మ దినోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులు సహకారంతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని రథం పై గ్రామమంతటా భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, రాముడు సీత లవకుశల వేషధారణలతో జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ జై హనుమాన్ అని నినాదాలు చేస్తూ గ్రామమంతటా ఊరేగింపుగా స్వామి వారిని తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమానికి మల్లేపల్లి గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

ముమ్మిడివరం : మండల పరిధిలోని సిహెచ్ గున్నేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా సమేత కళ్యాణ రామస్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలను రాష్ట్రీయ హిందూ సేన రాష్ట్ర అధ్యక్షులు గొలకోటి వెంకటరెడ్డి మంగతాయారు దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గణపతి పూజ సంకల్పం స్వామివారికి పంచామృత అభిషేకములు పత్రి పూజ సింధూర పూజ నిర్వహించి స్వామివారికి గారెలు వివిధ రకముల స్వీట్లు సమర్పించారు. అలాగే కొప్పి గుంట గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కూడా అభిషేకములు నిర్వహించి భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ముమ్మిడివరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ బొంతు కనకారావు, గోలకోటి వెంకటరెడ్డి, సలాది శ్రీరామచంద్ర మూర్తి, కొప్పిశెట్టి గణేశ్వర రావు, యనమదల మహేశ్వర రావు, వనచర్ల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి మహాలక్ష్మి, కొప్పిశెట్టి నాగ మల్లేశ్వర రావు, పురోహితులు గాలి దేవర గంగాధర శివాజీ, గాలి దేవర వెంకటరమణ మూర్తి, గొలకోటి సాయిబాబు, గొలకోటి పరశురాము, తదితరులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అల్లవరం : అల్లవరం మండ లంలో హనుమాన్ జయంతి సందర్భంగా కొమరగిరిపట్నం పంచారా మ క్షేత్రంలో మృత్యుంజయ హను మాన్ స్వామికి పంచామృత అభిషే కం, తమలపాకుల పూజ నిర్వహిం చారు. బెండమూర్లంక,మొగల మూరు, గోడి లంక, సామంత కుర్రు, ఎంట్రీ కోన, డి రావులపాలెం, బోడసుకుర్రు, కోడూరుపాడులో హను మాన్ జయంతి పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలోదర్శించుకున్నారు. ఆలయాలలో భజనలతో పాటు అన్న సమారాధన నిర్వహించారు.

దేవరపల్లి : రజకుల కులదైవం ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ విదమ్మ తల్లి ఊరేగింపు దేవరపల్లిలో శనివారం ఉదయం నుండి సాయం త్రం వరకు కొనసాగింది రజకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఊరేగింపులో ఉదయం నుండి వివిధ వేషాలు డప్పు వాయిద్యాలు మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు ఇదేవి ధంగా గరగ నృత్యాలు బుట్ట బొమ్మలతో ఊరేగింపులో రజక పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు రజకులు తమకుల దైవము అయిన శ్రీశ్రీశ్రీ విధమ కు బ ల ల పండుగ పేరుతో ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు నిర్వహిస్తూ ఉంటున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా రజక కుల పెద్దలు యువకులు మహిళలు సంయుక్తంగా పండుగ జరుపుకుంటారు. కన్నుల పండుగగా మే 29 నుండి జూన్ 2వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు జూన్ ఒకటో తేదీన ఊరేగింపు 2వ తేదీన ముగింపు సందర్భంగా ఆలయం వద్ద రజక సంఘ పెద్దలు అన్న సమారాధన నిర్వహించు కొంటార రజక సంఘం సభ్యులు సుబ్బారావు లింగాల భద్రయ్య కాల్దారి శివయ్య కుంజర్ల శ్రీను నేతనూరు సుబ్బారావు కొంజర్ల నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు మహిళా భక్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

శాస్త్రీయ పద్ధతిలో ఘన వ్యర్థాల నిర్వహణ...

విశాలాంధ్ర ఏలూరు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులి కృష్ణ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంనందు ఘన వ్యర్థపదార్థాల నిర్వహణ అంశం పైన వివిధ అధికారులతో శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.కె. వి బులి కృష్ణ అతిథిలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘన వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్, బయో మెడికల్ మొదలైన వ్యర్థాల నిర్వహణ అనగా సేకరించడం, పునరు త్పత్తి చేయడం, పూర్తి నిర్మూలన పై అందుబాటులో ఉన్న శాస్త్రీయత గురించి వివరించారు. అదనపు మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య మాట్లాడుతూ నగర ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కలిగిస్తూ అందుబాటులను వనరులను ఉపయోగించుకుంటూ వ్యర్థ పదార్థాలను సేకరించి, వాటిని పునరుత్పత్తి చేయడం జరుగుతుందని, నగర ప్రజలు కూడా సంస్థకు సహకరించవలసిందిగా కోరారు. రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రకాల వ్యర్థాలను సేకరించడం పునరుత్పత్తి చేయడం, శాశ్వత నిర్మూలన అంశాలపై ఉన్న శాస్త్రీయపరమైన విధివిధానాలను, వాటికి రూపొందించబడిన చట్టాలను కూలం కుషంగా తెలియజేశారు. ప్రజలు కూడా బాధ్యతాయుతముగా నడుచుకోవాలని, సంబంధిత సంస్థలకు సహకరించాలని కోరారు.డి ఎం హెచ్ ఓ డిప్యూటీ డెమో నాగరత్నం మాట్లాడుతూ వివిధ వ్యర్థాలను శాస్త్రీయ పరంగా నిర్మూలించాలని లేదా ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతారని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ కూనా కృష్ణారావు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను సరైన రీతిలో ఉపయోగించుట ద్వారా ఆదాయ వనరులుగా సృష్టించవచ్చని కావున అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి అభివృద్ధి చేయాలని కోరారు. తదనంతరం ఏపీ పొల్యూషన్ బోర్డు వారు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వివిధ హాస్పిటల్స్, పరిశ్రమల ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు, వివిధ శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర ఏలూరు క్రైమ్: ఎన్నికల అనంతరం ఈవిఎంలు భద్రపరిచిన సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జిల్లా ఎస్.పి. డీ. మేరీ ప్రశాంతి శనివారం స్వయంగా పరిశీలించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద కౌంటింగు జరిగే సి అర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో పటిష్టంగా కొనసాగుతోన్న భద్రతతో పాటు ఆ ప్రాంగణం లోపల, వెలుపల ఏర్పాట్లు గురించి వాహనాల పార్కింగ్, బందోబస్తు చర్య లను గురించి అధికారులతో సమీక్షించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణాలలో తిరిగి ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న పార్కింగ్ స్థలా లను పరిశీలించి మెరుగైన చర్యల కోసం అధికారులకు పలు సూచనలు చేశారు. సి.అర్.రెడ్డి కాలేజి లోకి వెళ్లొచ్చేందుకు ఎంట్రీ, ఎగ్జిట్‌దారులు మినహాయించి మిగితా మార్గాలేవీ లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనివల్ల ఎన్నికల అధికారుల అనుమతి ఉన్నవారు మాత్రమే పోలీసుల తనిఖీల అనంతరం కౌంటింగు కేంద్రాల్లోకి వెళ్లొచ్చేలా చర్యలు తీసుకున్నారు.ఇంజనీరింగ్ కాలేజ్ చుట్టూ ఉన్న ప్రహరీగోడ లోపల, వెలుపల భద్రతను సమీక్షించారు. ప్రహరీగోడకు రెండు వైపులా రాళ్లు, కట్టెలు లేకుండా చూడాలని, పటిష్టమైన బందోబస్తు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు.నిర్దేశించిన ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల ద్వారా కాకుండా ఎట్టి పరిస్థితుల్లోను ప్రహరీ గోడ దూకి ఎవరూ రాకుండా నిరంతర పహారాతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.పోటీ అభ్యర్థుల వాహనాల పార్కింగ్ ను ఇంజనీరింగ్ కళాశాలలోని ఆయా కౌంటింగ్ కేంద్రాల వద్దనున్న నిర్దేశిత పార్కింగ్ స్థలాల్లో నిలుపుకునేలా, మిగితా కౌంటింగు ఏజెంట్ల వాహనాలను వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాటు చేయమని సూచించారు.జిల్లా ఎస్.పి.తో పాటు ఎస్.పి(ఎస్.సి) సుప్రజా, అదనపు ఎస్.పి. అడ్మిన్ జి స్వరూపారాణి, ఏఆర్ అదనపు ఎస్.పి.ఎన్ఎస్ఎస్ శేఖర్,డి.ఎస్.పి. శ్రీనివాసులు,ఎస్.బి సి.ఐ మల్లేశ్వర రావు, ఆది ప్రసాద్, ఏలూరు 3 వ పట్టణ ఇన్చార్జి సి.ఐ.కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోదావరి డెల్టాకు సాగునీరు విడుదల

- మూడు ప్రధాన పంట కాలువలకు 3వేల క్యూసెక్కుల సాగునీరు విడుదల
- సకాలంలో నాట్లు వేయడం వలన ప్రకృతి విపతు నుంచి రక్షణ
- కలెక్టరు కే.మాధవీలత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : 2024 - ఖరీఫ్ కు పంటకు సంబంధించి ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలోని డెల్టాల భూముల ఖరీఫ్ పంటకు నేడు సాగుకు నీరు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు డా.కే.మాధవీలత పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ మాధవీలత ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద గోదావరి మాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్.ఈ.జి. శ్రీనివాసులు, ఈఈ ఆర్. కాశీవిశ్వేశ్వరరావు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాధవీలత మాట్లాడుతూ ఖరీఫ్-2024 ఖరీఫ్ పంట సాగుకు తూర్పు, మధ్యమ, పశ్చిమ డెల్టాల మూడు ప్రధాన పంట కాలువలకు సాగునీరు విడుదలలో భాగంగా ధవనళేశ్వరం వద్ద డెల్టా కాలువలకు సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు సకాలంలో నాట్లు వేసుకోవడం వనల ప్రకృతి విపత్తులు తుఫానులు, వరదలు వంటి ముంపు బారిన పడకుండా పంటలు రైతు చేతికి అందేలా జూన్ 1 వ తేదీనే నేడు కాలువలకు సాగునీటిని విడుదల చేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాలుగా రైతులకు సకాలంలోనే సాగునీటిని విడుదల చేస్తున్నామని, గోదావరి నదిలో 8 వేల క్యూసె క్కుల నీరు నిల్వ ఉందని, అదనపంగా ఉన్న 3 వేల క్యూసెక్కుల సాగునీటిని మూడు డెల్టాలకు విడుదల చేస్తున్నామన్నారు. ఖరీఫ్ పంటకు సంబంధించిన సకాలంలో సాగునీటిని విడుదల చేస్తున్నందున్న రైతులు సకాలంలో నాటులు వేసుకోవాలని విన్నవించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అన్నీ అందుబాటులో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీరు ఆర్.సతీష్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈజి. శ్రీనివాసులు, ఈఈఆర్. కాశీవిశ్వేశ్వరరావు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో స్థంబించిన తాళ్లరేవు మండలం, యానం

విశాలాంధ్ర - తాళ్లరేవు, యానాం : తాళ్ళరేవు మండలం మరియు కేంద్రపాలిత యానాంలో శనివారం ఉదయం తెల్లవారు జామున 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విపరీతమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో బలమైన ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా భయంకరమైన శబ్దాలు రావడంతో తుఫాను తలపించే విధంగా అనుకోని రీతిలో ఈదురు గాలులు వియడంతో భారీ వృక్షాలు, కరెంటు స్తంభాలు ఎక్కడికక్కడ విరిగి పడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎక్కడికక్కడ చెట్లు, కరెంటు స్తంభాలు విరిగి పడటం వలన ప్రభుత్వ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టారు. యంత్రాల సహాయంతో చెట్లను తొలగిస్తున్నారు. యానం ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామి పలు ప్రాంతాలలో పర్యటించి విరిగిన చెట్లను, కరెంటు స్తంభాలను క్రేన్లు సహాయంతో తొలగిస్తూ తక్షణ చర్యలు చేపట్టారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - కరప : కరప మండలం నడకుదురుగ్రామం పంట కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందని ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. చేపలవేటకు వెళ్ళి కాలువలో ప్రమాదవశాత్తు మరణించి ఉంటారని పోలీసులు తెలిపారు. అతని వయసు 60 నుండి 70 సంవత్సరాలు వుండవచ్చని, ఆచూకి తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఫోన్ నెంబరు 9440796557 కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పై శిక్షణ

విశాలాంధ్ర - అంబాజీపేట : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోరుముద్ద పథకం విజయవంతంగా అమలవుతోందని, మధ్యాహ్న భోజన పథకం ఎడిఎస్‌సురేష్ అన్నారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహిస్తున్న మహిళలకు ఒకరోజు శిక్షణ పూర్తి చేశారు. వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులు వివరించారు. వంట చేసేటప్పుడు పరిసరాల పరిశుభ్రత, తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. అగ్నిమాపకదళ అధికారులు ప్రమాదాల గురించి డెమో ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ వలన అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, మౌనిక, సౌజన్య డాక్టర్ కే నాగ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు కే సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

అనిశెట్టి స్వామి కుటుంబానికి నాగబాబు పరామర్శ

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన ఎన్ఆర్ఐ ముఖ్య నాయకులు అనిశెట్టి స్వామి మాతృమూర్తి అనిశెట్టి శేషారత్నం తుది శ్వాస విడిచారు. శనివారం సాయంత్రం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె నాగ బాబు అనిశెట్టి స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. కాజులూరు మండలం శీల గ్రామంలో అనిశెట్టి స్వామి, ఆయన తండ్రి అనిశెట్టి రాములును ఓదార్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ కోసం అనిశెట్టి స్వామి చాలా కష్ట పడ్డారని, ఆయన తల్లిని కోల్పోవడం చాలా బాధాకరమని నాగబాబు అన్నారు. అనిశెట్టి స్వామి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ కుమార్, పార్టీ నేతలు పంచకర్ల సందీప్, చిక్కాల దొరబాబు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, సురవరపు సురేష్, దేవరపల్లి చిన్నబాబు, మర్నేడి రంగబాబు, పిల్లా శ్రీధర్, మధు వీరేష్, తెలగంశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతుల శ్రీనివాస్ తదితరులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

కౌంటింగ్ ప్రక్రియ నిబంధనలపై అవగాహన

విశాలాంధ్ర - ఏలూరు : దెందులూరు అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేసిన అభ్యర్థులకు, వారి చీఫ్ ఏజెంట్ లకు శనివారం దెందులూరు ఆర్ వో,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి సమావేశం నిర్వహించారు. పోలింగ్ ఏజెంట్ల నియామకము, కౌంటింగ్ ప్రక్రియ యొక్క నియమ నిబంధనలు మరియు కౌంటింగ్ హాలులో పాటించవలసిన నియమముల గురించి తెలియజేశారు. 64, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గము కౌంటింగ్ కేంద్రము, సర్ సి.ఆర్. ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, వల్లూరు నందు ఏర్పాటు చేయటమైనదని, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ రోజైన జూన్ 4వ తేదీ ఉదయము 7.00 గంటల లోపు గుర్తింపు కార్డులతో హాజరు కావలాన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరములను పోలింగ్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రమునకు తీసుకు రావటానికి అనుమతి లేదన్నారు. కౌంటింగ్ రోజు తేది 04.06.2024 న 144 %జతీ్రా.జ%. సెక్షన్ అమలులో ఉన్నందున ఏ విధమైన ఊరేగింపులు, ర్యాలీ లకు అనుమతి లేదని, బాణాసంచ కాల్పుట కూడా నిషేదమన్నారు. అదేవిధముగా కౌంటింగ్ రోజున మద్యం విక్రయము నిషేదము అని తెలియజేశారు. కౌంటింగ్ కేంద్రము వద్ద కౌంటింగ్ రోజు డ్యూటీ వేసిన సిబ్బంది సిబ్బంది చేయవలసిన విధులు గురించి వివరించి పలు సూచనలు చేశారు. సిబ్బంది. అందరూ కౌంటింగ్ తేదీ ఈ నెల4న ఉదయము 6.00 గంటలకు గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. సిబ్బందిని కూడా సెల్ ఫోన్ లను కౌంటింగ్ కేంద్రమునకు తీసుకొనిరావద్దని తెలియ జేసినారు. సదరు సమావేశము లకు సహాయ రిటర్నింగ్ అధికారులు , తహసిల్దార్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాది వెంకన్న దొర చిత్రపటం ఆవిష్కరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడులో మేజిస్ట్రేట్ కోర్ట్ ఏర్పాటు నుండి ప్రాక్టీస్ చేసిన న్యాయవాది స్వర్గీయ ఎనుముల వెంకన్న దొర చిత్రపటాన్ని బార్ అసోసియేషన్ హాల్లో మేజిస్ట్రేట్ కాటం బాను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాద వృత్తి కత్తి మీద సాము లాంటిదని అభివర్ణించారు. ధనార్జనే ముఖ్యం కాకుండా న్యాయం కోసం పోరాడిన న్యాయవాదులలో వెంకన్న దొర ఒకరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనిసింగరాజు కుక్కుటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బొంగుళూరి మధుబాబు, ఉపాధ్యక్షుడు రమణం వెంకట్రావు, న్యాయవాదులు చలంకూరి రామకృష్ణ, కొల్ల వీర్రాజు, పి కాళీ ప్రసాదరావు, మళ్ళ గంగాధర్, మాదాల మంజూష, బెహరా లక్ష్మీ ప్రసన్న, రాయి శ్రీనివాసరావు ఉన్నారు.

చెట్టు పడి ఆటో ధ్వంసం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ గ్రామంలో శనివారం ఈదురు గాలులకు చెట్టుపడి ఆటో ధ్వంస మైన సంఘటన జరిగింది. సూరాడ బుజ్జి అనే ఆటో డ్రైవర్. శుక్రవారం ఆటో తిప్పి రాత్రికి ఉప్పాడలో నివాస ముంటున్న తన ఇంటి వద్ద నిలు పుదల చేశాడు. శనివారం తెల్లవారు జామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం రావడం. దీనికి తోడు బలమైన ఈదురుగాలులు వేయడంతో ఆటో డ్రైవర్ ఇంటి పక్కన ఉన్న మహా వృక్షం ఆటో మీద పడడంతో ఆటో పూర్తిగా ధ్వంసం అయిం దని బుజ్జి లబోదిబోమంటున్నాడు. అలాగే కురిసిన భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరా యం ఏర్పడింది. పలు హోర్డింగులు నేలకొరిగాయి.

టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డుకు నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: భారత యువజన సర్వీసుల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నుండి 2023 సంవత్సరానికి టెన్సింగ్ నార్గే జాతీయ సాహస అవార్డు కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు కోరుతున్నామని యువజన సర్వీసుల శాఖ. సెట్ వెల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.డి.హెచ్.మెహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుకు నాలుగు కేటగిరీలలో అనగా భూమిపై, నీటిపై (నావికా సంబంధమైన), వాయు విన్యాస సంబంధమైన సాహసాలలో అత్యుత్తమ విజయం సాధించినవారి నుండి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. సాహస క్రీడలలో అంకిత భావంతో నైపుణ్యాన్ని ప్రదర్శించిన వ్యక్తులకు జీవితకాల సాఫల్యము కింద కూడా అవార్డును బహూకరిస్తారన్నారు. ఈ అవార్డు టెన్సింగ్ నార్గే ప్రతిమ, ధృవ పత్రము, బ్లేజర్, శారీ, రూ.15.00 లక్షల నగదు బహూకరిస్తారని, ఒకే కేటగిరికీ సంబందించి ఒకే వ్యక్తికి రెండవ పర్యాయము ఈ అవార్డు ఇవ్వరన్నారు.ఈ అవార్డు అర్జున అవార్డుకు సమానముగా ఉంటుందని, విజయము సాదించిన వారికి అర్జున అవార్డు ఇచ్చే సమయము లోనే భారతప్రభుత్వముచే బహుకరించబడుతుందన్నారు. ఈ అవార్డు కొరకు ఈనెల 16వ తేదీ లోగా http://awards.gov.in పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాల న్నారు.ఇతర వివరముల కొరకు సెట్ వెల్ ఏలూరు వారి నెం: 08812231866, 9490938012 లను సంప్రదించాలని మెహర్రాజ్ తెలియజేసారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్యక్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని వాడపల్లి గ్రామంలోని స్వామివారి గోవింద స్వరాలతో మార్మోగిన చందన వెంకన్న క్షేత్రం కోనసీమ తిరు మల తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కలి యుగ వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి సమేతంగా కొలువై ఉన్న వాడపల్లి క్షేత్రానికి వేలాదిగా భక్తులు తరలివస్తు న్నారు. ఏడువారాల వెంకన్న దర్శనం ఏడే డు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్ర నలుదిక్కుల నుండి భక్తులు తరలివచ్చి ఏడు వారాల వెంకన్నను దర్శించు కున్న దివ్య ఆశీ స్సులు పొందుతున్నారు. దూర ప్రాంతాల నుండి కాలినడక నుండి వచ్చే భక్తులు శుక్రవారం సాయంత్రానికి ఆలయానికి చేరు కుని ఆలయ ప్రకార మండపంలో సేద తీరుతు న్నారు. శనివారం తెల్లవారు జామున గౌతమీ గోదావరిలో తల స్నానాలను ఆచరించి, మొక్కు బడులు చెల్లించుకునే భక్తులు తలనీలాలు స్వామి వారికి సమర్పించుకుని సంప్రదాయ వస్త్రధా రణలతో స్వామివారి ఆలయ మాడవీ ధుల్లో ఏడు ప్రతిక్షణాలు నిర్వహిస్తూ గోవిందా గోవిందా హరి గోవిందా, అనే నామస్వారాలతో ఆల యమంతా మారుమోగినది. స్వామివారి ఆలయ సన్నిధిలో ఐశ్వర్య లక్ష్మీ హోరీమం అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవ మేలుకొలుపు సేవ, స్వామివారి పుష్పాలంకరణ అనంతరం స్వామివారి మొదటి హారతితో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఏడువా రాల నోము నోసుకొనే భక్తులు చందన వెంక టేశ్వర స్వామిని నిలువెత్తు స్వరూపాన్ని దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.